విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న
జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత
కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
6-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 125

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వ్యక్తిగా వెళుతున్నా..
# శక్తిగా తిరిగి వస్తా

### బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
### ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు

- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి



బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు.

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత.

- మిగతా 2వ పేజీలో

### తెలంగాణలో విద్యావ్యవస్థ
# ఛిన్నాభిన్నం

### నాటి బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ విధానాలే కారణం
### ఎబివిపి మహాసభల్లో కేంద్రమంత్రి బండి సంజయ్




**హైదరాబాద్,ప్రభాత సూర్య:** బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

### పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను
# వ్యతిరేకిస్తున్నాం



### ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని

# అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

### విద్యుత్ వ్యవస్థ దెబ్బినడంతో పలుచోట్ల అంధకారం
### వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి

**వాషింగ్టన్,ప్రభాత సూర్య:** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు.

2లో




### రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి
# సోలార్ పవర్

- వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే
- మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ..

- మిగతా 2వ పేజీలో





### 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ

వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

# మహిళా సాధికారితకు పెద్దపీట

మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు.



- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
- ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
- ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం

హైదరాబాద్,జనవరి5(ఆర్ఎన్ఎ):ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

- మిగతా 2వ పేజీలో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

### ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



# అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

(మొదటి పేజీ తరువాయి)

వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷–లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ఫ్యూర్టే ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు.కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

# రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

# 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో సోమవారం ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగం చేశారు. ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్ధాంతాలకే అంకితమైన నాయకుడు. ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. 1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారని బండి సంజయ్ గుర్తు చేశారు.



పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను

# వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం–నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం– నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ–గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా

తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్లాను.నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను.

# మహిళా సాధికారితకు పెద్దపీట

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

# నల్లగొండ కాంగ్రెస్‌లో వర్గపోరు తీవ్రత భవిష్యత్ పరిణామాలు...!



**మిర్యాలగూడ/ ప్రభాత సూర్య :** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత,నల్లగొండ జిల్లాలో పార్టీ అంతర్గత వివాదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ) ప్రెసిడెంట్ పున్నా కైలాష్ నేత మధ్య విభేదాలు పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నాయి.ఇటీవలి ఘటనల్లో పున్నా కైలాష్‌ను స్టేజ్ మీదకు రానివ్వకుండా అడ్డుకోవడం వంటి అవమానకర ఘటనలు పార్టీలోని వర్గపోరును మరింత బహిర్గతం చేశాయి.ఈ వివాదం పార్టీ ఐక్యతను దెబ్బతీస్తుందా? హైకమాండ్ ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు? జరుగుతున్న పరిణామాలతో నల్లగొండ కాంగ్రెస్ భవిష్యత్తు ఏమిటి? కాంగ్రెస్ వర్గపోరు తీవ్ర స్థాయికి చేరుకుంది. మొదటి నుండి అంతర్గత విబేధాలతో నడుస్తున్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు నవంబర్ 2025లో డీసీసీ అధ్యక్షుల నియామకాల తర్వాత వివాదం ముదిరింది.పున్నా కైలాష్ నేతను నల్లగొండ డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించడాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యతిరేకించారు.ఆయన హైకమాండ్‌కు లేఖ రాసి,ఈ నియామకం పార్టీకి హానికరమని వాదించారు.ఇటీవల చండూరు మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో పున్నా కైలాష్‌ను స్టేజ్ మీదకు రానివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు.ఇది కోమటిరెడ్డి ఆదేశాల మేరకే జరిగిందని ఆరోపణలు ఉన్నాయి.ఇది బీసీ వర్గానికి చెందిన పున్నా కైలాష్‌కు అవమానకరంగా మారింది. మరోవైపు,మోహన్ రెడ్డి వర్గం కూడా పున్నా నియామకాన్ని వ్యతిరేకిస్తూ,ఆయన పదవి ఆరు నెలలు మాత్రమే ఉంటుందని ప్రచారం చేస్తోంది.ఈ విభేదాలు పార్టీ కార్యకలాపాల్లో సహకారాన్ని దెబ్బతీస్తున్నాయి, ఎవరికి వారుగా పోటీపడి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనితో అధికార పార్టీలో వర్గపోరు తీవ్రమైంది.ఇది కేవలం వ్యక్తిగత విభేదాలు కాకుండా,జాతి (రెడ్డి వర్సెస్ బీసీ) మరియు అధికార పంచాయితీలకు సంబంధించింది. అని జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నారు. కోమటిరెడ్డి వర్గం పున్నా నియామకాన్ని తన ప్రభావానికి అడ్డంకిగా భావిస్తున్న తరుణంలో ఇది పార్టీలోని ఆధిపత్య పోరాటాన్ని సూచిస్తుంది.

**హైకమాండ్ ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు?**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం వల్ల అంతర్గత వివాదాలు సాధారణమని భావిస్తున్నారో? లేక ఇటీవల డీసీసీ నియామకాలు హైకమాండ్ ఆమోదంతోనే జరిగాయి,కాబట్టి వాటిని మార్చడం సంక్లిష్టంగా ఉందని భావిస్తున్నాయో?అర్థం కావడంలేదు.కానీ,నల్లగొండ జిల్లా పార్టీలో గత కొంత కాలంగా ఇంత రచ్చ జరుగుతున్నా కాంగ్రెస్ హైకమాండ్ ఏఐసీసీ,పీసీసీ ఈ విషయాన్ని ఇప్పటివరకు సీరియస్‌గా తీసుకోలేదు.రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సిఎం రేవంత్ రెడ్డి ఇతర రాజకీయ సమస్యలతో (బడ్జెట్, ఎన్నికలు) బిజీగా ఉండటం వల్ల ఈ జిల్లా స్థాయి వివాదాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టినట్టుగా కనిపిస్తోంది.అయితే ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో పార్టీకి అత్యంత హానికరమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇలాంటి వివాదాలు గతంలో ఇతర రాష్ట్రాల్లో (కర్నాటక,మహారాష్ట్ర) పార్టీని బలహీనపరిచాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణా మాలతో నల్లగొండ కాంగ్రెస్ భవితవ్యం ఈ వర్గపోరు కొనసాగితే,నల్లగొండ కాంగ్రెస్ భవిష్యత్తు అనిశ్చితంగా మారుతుంది. సానుకూలంగా చూస్తే,హైకమాండ్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తే పార్టీ బలపడవచ్చు.కానీ,ప్రస్తుత పరిణామాలను చూస్తే అవమానకర ఘటనలు,పోటీ కార్యక్రమాలు పార్టీని చీల్చే వరకు వెళ్లినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు.అదే జరిగితే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి భారీ నష్టం కలిగించవచ్చు.దీనితో విపక్షలైన బీఆర్ఎస్,బీజేపీ ఈ వివాదాన్ని ఉపయోగించుకుని పార్టీని గట్టిగా దెబ్బతీయవచ్చు. నల్లగొండ జిల్లా రచ్చపై పార్టీ హైకమాండ్ మౌనవ్రతం వీడకపోతే దీర్ఘకాలికంగా ఇది కాంగ్రెస్‌లో బీసీ నాయకత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తుంది.రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా వ్యాపిస్తుంది.నల్లగొండ కాంగ్రెస్ వర్గపోరు తీవ్రమైన నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి మరియు పున్నా కైలాష్ మధ్య విభేదాలు పార్టీ ఐక్యతను దెబ్బతీస్తున్నాయి.హైకమాండ్ తక్షణ జోక్యం లేకుండా,ఈ పరిణామాలు పార్టీని బలహీనపరచవచ్చు. రాజకీయాల్లో వర్గపోరు సాధారణమే అయినా,ఇది అధికారాన్ని కాపాడుకోవ దానికి హానికరంగా మారే అవకాశం లేకపోలేదు. హైకమాండ్ సమస్యను సీరియస్‌గా తీసుకుని పరిష్కరిస్తే మాత్రమే నల్లగొండ కాంగ్రెస్ సుస్థిర భవిష్యత్తును సాధించగలదు.

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్**

# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో రూపొందించిన భక్తిమాల పుస్తకం ఆవిష్కరణ



**సూర్యాపేట/ ప్రభాత సూర్య:** భక్తులు నిత్యం భగవాన్ నామ స్మరణ చేసుకొనే విధంగా శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తిమాల పుస్తకం ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్ష,కార్యదర్శులు బచ్చు పురుషోత్తం,దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ లు తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆలయం లో కమిటీ సభ్యులతో కలిసి పుస్తకాలను ఆవిష్కరించి భక్తులకు ఉచితంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం భక్తులు పూజ గదిలో చదువుకునే విధంగా శివుడు,ఆంజనేయ స్వామి, గణపతి,అయ్యప్ప ,సాయి బాబా, సంతోషిమాత, వెంకటేశ్వర స్వామి అష్టోత్తర నామాలతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం, దీపారాధన శ్లోకం, లింగాష్టకం మహాసంపదలిచ్చు మణిద్వీప వర్ణన, శ్రీ కనకధార స్తోత్రం, సిద్ధి మంగళ స్తోత్రం తో పాటు సత్యనారాయణ స్వామి హారతి, శ్రీ మహాలక్ష్మ హారతులను ఈ పుస్తకంలో ముద్రించినట్లు తెలిపారు. గతంలో సంతోషిమాత పాటలు, బతుకమ్మ పాటలు పుస్తకాలు సైతం ముద్రించి భక్తులకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితినీ సూర్యాపేట జిల్లాలో మొదటి స్థాపించి మున్ముందు ఎన్నో సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక,సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆసక్తి గలవారు సభ్యులుగా చేరి సేవలు అందించవచ్చు అని తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారము అనంతరం అనారోగ్యంతో ఉన్న పేదవారిని గుర్తించి వారికి ఉచితముగా మందులతో పాటు,పేద సరస్వతీ పుత్రులకు ఆర్థిక సహకారం అందించనున్నట్లు తెలిపారు. పుస్తక ముద్రణకు సహకరించిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షలు మిరియాల సుధాకర్ ,పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య, సవరాల సత్యనారాయణ, కొత్త మల్లికార్జున్,సహాయ కార్యదర్శులు సోమ సుమన్, కుంచపర్తి రాజు, బచ్చు శ్రీనివాస్, వీరవెల్లి విజయ శంకర్, మహంకాళి ప్రణీత్, కొండ అనిల్ కుమార్, బిక్కు మల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ప్రత్యేక కృతజ్ఞతలు: ఎస్క్. బడే సాబ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(ప్రభాత సూర్య):** తెలంగాణ శాసనసభ సమావేశాల్లో శాసనమండలిలో తురక కాశ కార్మికుల సమస్యలు వారికి కల్పించాల్సిన ప్రాథమిక వసతులు, భద్రతా సౌకర్యాలపై గళం ఎత్తి మాట్లాడిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు తురక కాశ కార్మికుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్క్. బడే సాబ్. తురక కాషా కార్మికుల సమస్యలు కార్మికుల జీవన భద్రత, సంక్షమ పథకాలు, ప్రమాద బీమా, 50 సంవత్సరాలు నిండిన తుర్కకాశ కార్మికులకు ఆసరా పెన్షన్ మంజూరీ తో పాటు సామాజిక భద్రత ఈ అంశాలపై శాసనమండలిలో స్పష్టంగా ప్రస్తావించినందుకు మీకు మా అభినందనలు తురక కాశ కార్మికుల గళం శాసనమండలిలో ప్రతిధ్వనించింది.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(ప్రభాత సూర్య):** పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ అన్నారు. మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన దండు పుల్లారెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం సర్పంచ్ తోటకూరి శంకర్ తో కలిసి పుల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై ఆపదలో ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావుల ప్రశాంత్ వార్డ్ మెంబర్లు అలుగుబెల్లి సుధాకర్ రెడ్డి బొడ్డు అలివేలు మల్లేష్ వివిధ పార్టీల నాయకులు జక్కల విక్రమ్ .నల్లవెల్లి ముత్యాలు .వరికుప్పల ఇద్దయ్య .మారగోని నాగరాజు .పాశం శంకర్ రెడ్డి నన్నూరు జగన్ రెడ్డి చిలువేరు శివ లక్ష్మయ్య అంజయ్య జంగయ్య రాములు బాలయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల పాత్ర సమాజానికి కీలకం: నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ/ప్రభాత సూర్య:** మిర్యాలగూడ వైద్య సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలని లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వైద్య సంఘం అధ్యక్షుడిగా కొంపెల్లి గోవర్ధన్, ఉపాధ్యక్షుడిగా చిదిరాన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్, ఖజానాదారుడిగా నల్లమెట్ల నరేష్, సంఘటన కార్యదర్శిగా ఎండి. రషీద్ ఎన్నికైన విషయం తెలిసిందే. నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి కార్యాలయానికి వచ్చి రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడలో వైద్య రంగానికి సంబంధించిన ఏవైనా సమస్యలు సంఘం దృష్టికి వస్తే వాటిని సమన్వయంతో, సున్నితంగా పరిష్కరించి, వైద్య నిర్వహణ వర్గాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి. షోయబ్, కుటాల రాంబాబు, దెండే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు...

## డ్రంకన్ అండ్ డ్రైవ్ లో దొరికితే జైలే...




**సూర్యాపేట /ప్రభాత సూర్య::** సూర్యాపేట:మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, మూడు సంవత్సరాల వరకు లైసెన్స్ రాదని,డ్రంకన్ అండ్ డ్రైవ్ లో దొరికితే జైలు పాలవుతారని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ_. నరసింహ ఆదేశాల మేరకు ప్రతిరోజు రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 నిర్వహిస్తున్నామన్నారు. త్రిబుల్ రైడింగ్ చేసి రోడ్డు యాక్సిడెంట్లకు పాల్పడవద్దని,రోడ్డు యాక్సిడెంట్ జరిగితే మీ కుటుంబం రోడ్డు మీద పడుతుందని,రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిబంధనల ప్రకారం వాహనాలను నడపాలని,అతివేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలన్నారు.ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని కోరారు. కారులో ప్రయాణిస్తున్నప్పుడు అందరూ సీట్ బెల్ట్ పెట్టుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 63కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల డాకుతండా పరిధిలో కోపులతండాలో రైతులు విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యతో బాధపడుతున్న రైతులు సర్పంచ్ కరెంటోత్ శ్రీనివాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే మునుగోడు అభివృద్ధి ప్రదాత రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో 63కేవీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. దీంతో ఓవర్ లోడ్ సమస్య తీరడంతో రైతులు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## స్వాగ్ యూత్ క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్లు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన స్వాగ్ యూత్ క్రీడాకారులకు జెర్సీలు,రెండు బ్యాట్లు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్. ఈ సందర్భంగా బండమీది కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి ఒక్క క్రీడాకారులకు యువతకు అన్ని విధాలుగా అండదండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బండమీది రాజు,గంజి సునీల్, జోక్ శంకర్, పిట్ట సుధాకర్, బండమీది రాఘవేందర్, గండూరి అంబర్నాథ్ క్రీడాకారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో జరిగే సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 05(ప్రభాత సూర్య):** ఈనెల 18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కౌన్సిల్ సమావేశం స్థానిక మండల కేంద్రంలోని కార్యాలయంలో జరిగినది సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం కావాలని పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఎన్నో కుట్ర కేసులను నిర్బంధాలను ఎదుర్కొని ఈ దేశంలో అధికారంలో ఉన్న లేకపోయినా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కార్మికుల పక్షన పీడిత వర్గాల పక్షన నిలబడి ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని ఆయన అన్నారు. అదే విధంగా ఈ దేశంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ తెలంగాణ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని నిజాం నవాబును ఎదిరించి నిజామును గద్దె దింపే వరకు పోరాటం చేసిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని ఆయన కొనియాడారు మలిదశ తెలంగాణ పోరాటంలో తన వంతు పాత్ర పోషించి తెలంగాణ సాధనలో ముఖ్య భూమిక పోషించినది అదే విధంగా పార్లమెంట్ వేదికగా ఎన్నో చట్టాలను తయారు చేయించడంలో ముఖ్యంగా ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడం లో ప్రముఖ పాత్ర పోషించినది ఇంత త్యాగాల చరిత్ర కలిగిన పార్టీగా ఈ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఖమ్మం నగరంలో పెద్ద బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, కార్మికులు కర్షకులు, వామపక్ష మేధావులు, పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కొతు లా పురం సర్పంచ్ కురుమిద్ద వినోద, పందుల యాదగిరి, గుండు నరసింహ, బైకని రాజు, కొప్పు సుధాకర్, దుబ్బాక కిషన్, కరెంటోతూ మోత్య తదితరులు పాల్గొన్నారు.




## జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం....

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ జీ . శ్రీజన ఐ ఏ ఎస్ ,శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి జోన్స్ అడిషనల్ కమిషనర్., మరియు హేమంత్ బోర?డే ఐఏఎస్ జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి , మరియు సూపర్టెండింగ్ ఇంజనీర్, శంకర్, ప్రశాంతి , డిప్యూటీ కమిషనర్ శేరిలింగంపల్లి, శశిరేఖ మియాపూర్ సర్కిల్, కృష్ణ మోహన్ రెడ్డి, నర్సింగ్ సర్కిల్, ప్రదీప్ అమీన్ పూర్ సర్కిల్, సురేష్ పటాన్ చెరువు సర్కిల్ ఉప కమిషనర్లు మరియు ఆల్ ఎగ్జిక్యూటీ ఇంజనీర్స్ ఉంది డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ ఆఫీసర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ జీ . శ్రీజన ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ... అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది . పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ తెలియచేసారు.

## అంధుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు



**సూర్యాపేట /ప్రభాత సూర్య :** లూయిస్ బ్రెయిలీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా ,శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్_.సీతరామరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న ఃప్రపంచ బ్రెయిలీ దినోత్సవంః జరుపుకుంటారు. బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన బ్రెయిలీ లిపిని నేడు అంధులు రాయడానికి, చదవడానికి విస్తృతంగా ఉపయోగిస్తున్నారని .లూయిస్ బ్రెయిలీ చిన్నతనములో పడిన ఇబ్బంది కారణం గా బ్రెయిలీ లిపిని కనిపెట్టినారని, అంధులు అన్ని రంగాల్లో రాణిచాలని అన్నారు. నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ 175 ఏళ్ళ క్రితమే అంధ సమాజం కోసం లూయిస్ బ్రెయిలీ ముందు చూపుతో అలోచించి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు తదుపరి అదనపు కలెక్టర్ అంధులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అశోక్ , డి.ఐ.ఈ.ఓ భాను నాయక్, డి.టి.డి.ఓ శంకర్, ఈ.డి యస్.సి కార్పోరేషన్ శ్రీనివాస్ నాయక్, డి.యస్.డి.ఓ దయానంద రాణి, డి.బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ టి.నర్సింహులు, జిల్లాలోని అంధులు మరియు అంధుల సంఘాల ప్రతినిధులు_,శ్రీనివాస్ ,సిహెచ్ సోమయ్య , రవీందర్ , వెంకటయ్య , ప్రభుత్వ అంధ దివ్యాంగ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనారు

# వెనిజులా చమురు దోపిడీ చేసేందుకే అమెరిక దుర్మార్గం

### వెనిజులాపై అమెరికా దాడిని ఖండించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




**భూదాన్ పోచంపల్లి, జనవరి 05(ప్రభాత సూర్య):** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యని ట్రంప్ ఆదేశాలతో అరెస్ట్ చేసి ఆ దేశంపై అక్రమంగా దాడి చేయడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తు ఖండిస్తుందని చమురు దోపిడి చేసేందుకే అమెరిక ఈ దుర్మార్గానికి పాల్పడిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించినారు. సోమవారం సిపిఎం పోచంపల్లి మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణంలోని చౌటుప్పల రోడ్డులో c నిరసన c తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈ దాడితో అమెరికా సామ్రాజ్య వాద ధోరణి బయటపడిందని అన్నారు. వెను జుల మీద దాడి తర్వాత ట్రంప్ కు ముకుతాడు వేయకుంటే ప్రపంచానికే ప్రమాదమని తెలిపారు. ఒక దేశ అధ్యక్షున్ని అరెస్టు చేయడం అమెరికా సామ్రాజ్యవాద వైఖరికి పరాకాష్టని విమర్శించారు. అమెరికా బరితేగింపు, బడా కార్పొరేట్ గుత్తాధిపత్యాన్ని ప్రపంచమంతా వ్యతిరేకించాలని తెలిపారు. వెంటనే అరెస్ట్ చేసిన ఆదేశ అధ్యక్షుడు మధురో వారి భార్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దుచ్చేరియల పైన ఐక్యరాజ్యసమితి వెంటనే కలుగచేసుకోవాలని కోరారు. అమెరికా సామ్రాజ్యవాద చర్యలు ప్రపంచ ప్రజాస్వామ్యానికి నష్టదాయకమని తెలియజేశారు. భారత ప్రభుత్వం కూడా వెంటనే ఈ చర్యని ఖండించాలని నర్సింహ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, గూడూరు రామిరెడ్డి, పోన్నమోని కృష్ణ, మండల కమిటీ సభ్యులు కల్కూరి బిక్షపతి, సీనియర్ నాయకులు సిలువేరు లాలయ్య , కొట భూపాల్ రెడ్డి, రజినీ కాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గులు పోటీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్...

కొండాపూర్ ప్రభాత సూర్య : కొండాపూర్ డివిజన్, మార్తాండ్ నగర్ కాలనీలో, శ్రీ సిద్ది వినాయక మహిళా కమిటీ వారి ఆధ్వర్యంలో, కవిటి లక్ష్మ, శ్యామ్ దంపతులు ఏర్పాటు చేసిన, సంక్రాంతి ముగ్గులు పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరయ్యారు. పలువురు మహిళలు వేసిన రకరకాల రంగుల వల్లుల ముగ్గులను కార్పొరేటర్ హమీద్ పటేల్ పరిశీలించారు. కమిటీ వారితో కలసి విజేతను నిర్ణయించారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలో గెలిచిన పలువురు మహిళలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ చేతులు మీదుగా బహుమతులు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. చక్కటి ఏర్పాట్లు చేసిన శ్రీ సిద్ది వినాయక మహిళా కమిటీ వారికీ, కవిటి లక్ష్మ, శ్యామ్ దంపతులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ అభినందనలు తెలియజేశారు. ముగ్గులు పోటీలో మొదటి మూడు బహుమతులు గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, కవిటి లక్ష్మ, శ్యామ్, రవి రెడ్డి, గోవింద్, కవిత, భవాని, కౌస్యల, సువర్ణ, శాంతి, ప్రశాంతి, వరలక్ష్మ, సుజాత, అక్షయ, శృతి, భార్గవి, సంతోషి, మౌనిక పలువురు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ భవన్ నిర్మించేంతవరకు విశ్రమించేది లేదు




**సూర్యాపేట /ప్రభాత సూర్య:** ఎంతో పోరాట చరిత్ర కలిగిన ఉద్యమ చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆత్మగౌరవ ప్రతీక సొంత cప్రెస్ క్లబ్c భవనం లేకపోవడం విచారకరమని సీనియర్ పాత్రికేయులు భూపతి రాములు గౌడ్, సుంకర బోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండు నుండి పీఎస్ఆర్ సెంటర్ వాణిజ్య భవనం శంకర్ విలాస్ సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ వరకు నిర్వహించిన శాంతియుత పాదయాత్రకు వారు మద్దతు నిచ్చి మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అసోసియేషన్లకు యూనియన్లకు అతీతంగా ఎవరు జర్నలిస్టుల సంక్షమం కోసం ఉద్యమాలకు పిలుపునిచ్చిన తాము తప్పకుండా పాల్గొంటామని తెలిపారు.ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సొంత భవనం లేక జర్నలిస్టులు చెట్ల కింద ప్రైవేటు భవనాల కింద హోటలలో టీ స్టాల వద్ద గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని సమాజానికి అక్షరాల కాంతులను నింపి ప్రజలను చైతన్య పరుస్తున్న ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతున్న మీడియా ప్రతినిధులకు నిలువనీయుడా లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇన్సూరెన్సులు ఇవ్వాలని కోరారు. వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చి దాని ద్వారా రాష్ట్రంలో ఎక్కడికైనా ఎలాంటి చార్జీలు లేకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇంకా జర్నలిస్టులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అవన్నీ పరిష్కరించే వరకు తాము దఫలవారీగా ఉద్యమం చేపడతామని తెలంగాణ సాధించుకోవడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని ప్రభుత్వాలు నిలబడాలన్న కూలిపోవాలన్న జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉంటుందని దీన్ని గుర్తుచేసుకొని ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే కొనేందుకు అన్ని యూనియన్ల వారు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్జెఏ అసోసియేషన్ జర్నలిస్టులతో పాటు ఇతర యూనియన్లకు సంబంధించిన పలువురు సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ....

### విద్యార్థులకు సహాయం చేయడానికి మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందంజ లో ఉంటుంది.

### బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్....

**మియాపూర్ ప్రభాత సూర్య :** పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణమైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా మియాపూర్ జడ్.పి.హెచ్. హైస్కూల్, మక్తా మహబూబ్ పేట్ ఎంపిపి పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థిని , విద్యార్థులకు అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మా కుటుంబంలో అందరికీ విద్య అంటే చాలా ఇష్టమని, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని తెలిపారు, మా నాన్నగారు మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ఆయన వారసుడిగా




కొన్ని సంవత్సరాల నుండి నేను ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించామని, విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. భవిష్యత్తులో కూడా మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలి రెడ్డి ,శ్రీకాంత్, నాయకులు నాగేశ్వర్ గౌడ్, ఆకుల లక్ష్మణ్, మాణిక్ రావు, మనోహర్, రవి గౌడ్, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, పట్టాభిరామ్, పద్మ, రెడ్డెమ్మ, సురేష్ , శ్రీనివాస్, విజయేందర్, శివరాజ్, రాము, శివారెడ్డి, భాషా శివ, పవన్, నాగులు, మొదలగు వారు పాల్గొన్నారు.



## లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**గుండాల, జనవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వెల్మజాల గ్రామపంచాయతీ వద్ద జిల్లా వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ ఆధ్వర్యంలో cలూయి బ్రెయిలీc ఫ్రెంచ్ విద్యావేత్త ప్రపంచ అంధులకు జ్ఞాన కవటాలను ప్రసాదించిన సృష్టికర్త, ఆ మహనీయుని పుట్టినరోజు సందర్భంగా సోమవారం నివాళులు అర్పించడం జరిగింది. చిన్నతనములోనే ప్రమాదవశత్తు రెండు కళ్ళను కోల్పోయి, తన4వ ఏట పూర్తిగా అంధునిగా మారినారు. అసాధారణ ప్రతిభగల సామర్థ్యాలు కలిగిన వ్యక్తిగా రాణించి అప్పటికి అమలులో ఉన్నc లైన్ టైపుc పద్ధతిలో చదువుకొని 17 సంవత్సరాల వయసులోనే అదే స్కూల్లో ప్రొఫెసర్గా నియమించబడ్డాడు. అలాగే బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి, అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను, అంకెలను ,సంగీత చిహ్నాలను రూపొందించాడు. ఈ లిపి ప్రపంచవ్యాప్తంగానేడు అంధులకు ఒక వరంగా మారినది. దీని కారణంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించుట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవిత శ్రీనివాస్ , ఉప సర్పంచ్ కచ్చిగళ్ల. మహేందర్ , సామాజిక వేత్త నీరటి పురుషోత్తం, సంఘబంధం అధ్యక్షురాలు రేణుక, మంజుల, సువర్ణ, పరుశురాములు, వెంకటయ్య, రాగయ్య, స్వామి, ప్రమోద్, గ్రామ యువకులు, వికలాంగులు పాల్గొనడం జరిగింది.

## ఏపీ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కి ఘన సన్మానం చేసిన డి ఎస్ ఆర్ ప్రసాద్, లీల ప్రసాద్ లు..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన అడుసుమిల్లి శ్రీనివాస రావు ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ ప్రసాద్, లీల ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ ప్రసాద్ మరియు మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో రామ ప్రభు అద్వర్యంలో ముగ్గుల పోటీలు బహుమతుల ప్రదానం..



మియాపూర్ ప్రభాత సూర్య : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో అట్టేపల్లి రామ ప్రభు (చైర్మన్ ఆఫ్ అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా గ్రైండర్, రెండవ బహుమతి రైస్ కుక్కర్, మూడవ బహుమతి డిన్నర్ సెట్, నగదు బహుకరణ.పోటీలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టాలిన్ నగర్ ఎల్లమ్మ పోచమ్మ ఆలయకమిటీ సభ్యులు భాగ్యమ్మ,విజయ, లతా కాలనీ ఆడబిడ్డల కాలనీ సభ్యులు రాజు, శ్రీను, సంతోష్, సాయిగౌడ్, ప్రసాద్ ఏఆర్ పి టీమ్ సభ్యులు వినీత్,సాయితేజ, అజయ్,సతీష్, కిరణ్,హరినాథ్,సోమేశ్వర్, శివయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి ఎన్క్లేవ్ లో.. :** నూతన సంవత్సర ఆరంభం, సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా ప్రగతి ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అట్టేపల్లి రామ ప్రభు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి తదనంతరం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా గ్రైండర్ రెండో బహుమతిగా రైస్ కుక్కర్ మూడో బహుమతిగా డిన్నర్ సెట్ బహుకరించారు. కార్యక్రమంలో పాల్గొనిన ఆడబిడ్డలందరికీ బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగాప్రముఖ నాయకులు మువ్వ సత్యనారాయణ, సమ్మెట ప్రసాద్ ,డి ఎస్ ఆర్ ప్రసాద్, అన్వర్ షరీఫ్ ,అట్టేపల్లి పురుషోత్తం ,లీలా ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు దయాకర్ ఖాజా, స్వామి , వినీత్ చంద్రహాస్, సుమన్,రాములు,వాణి, ప్రసాద్ రామ ప్రభు టీమ్ సభ్యులు సాయితేజ, కిరణ్,అజయ్ సతీష్, వీర రమేష్,యాకయ్య,నగేష్, శ్రవణ్, సోమేశ్వర్,ప్రవీణ్, ప్రశాంత్, హరినాథ్,సతీష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపురం గ్రామ సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వార్డు సభ్యులు- కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీనివాస్

**యాదగిరిగుట్ట, జనవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ వార్డు సభ్యులు ప్రజా దర్బార్ సందర్భంగా మల్లపురంలో ఉన్నటువంటి గ్రామ సమస్యలను పై గత రెండు సంవత్సరముల నుండి అర్హులైన పెన్షన్ దారులకి 65 సంవత్సరములు నిండి ఉండి నిరుపేద వృద్ధులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు నూతనంగా పెన్షన్లు ప్రభుత్వం ఇవ్వడం లేదు దరఖాస్తు చేసుకొని రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రస్తుత ప్రభుత్వం లబ్ధిదారులకి ఇవ్వటం లేదు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మల్లాపురం గ్రామంలో 200 పైగా అర్హులైన నిరుపేదలు ఉన్నప్పటికీ ప్రభుత్వం మా గ్రామానికి 36 ఇండ్లు కేటాయించడం చాలా బాధాకరం వాటిపై మరిన్ని ఇల్లు కేటాయించాలని అదేవిధంగా గత ప్రభుత్వంలో సాంక్షన్ అయినటువంటి అభివృద్ధి పనులు ఆరోగ్య ఉప కేంద్రము కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ల్యాస్ చేయడం జరిగింది వాటిని తిరిగి సాంక్షన్ చేసి నిధులు కేటాయించాలని వార్డు సభ్యులు కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ సభ్యులు శిఖ శ్రీనివాస్ , 6వ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన స్పందించరు చర్యలు తీసుకోరు..

### చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు.... తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి..


PRAJA VANI

Date :- 05-01-2026.

To,
The Commissioner, CIRCLE-21
GHMC,- Chanda nagar
Hyderabad.
Sir,

Sub: Orders in CC No.3903 OF 2025 in Writ petition No 32764/2025 in connection with illegal construction of multi stored7 floors complex zero permission & seizure u/s 461A done on 08-12-2025 but lock break&removal of ghmc seal tampering by criminal tresspass -request for criminal action by registering crime against Gnanasekhar Hand in glove with ghmc officials DC Shasi Rekha, ACP Nagireddy & SO Rohan-reg.

I, Thoutireddy Santosh Reddy S/o T.Sudhakar Reddy herewith making complaint that iam the one of the absolute owner and possessor of 135 scre in Sy.No 44, Makhta Mahboobpeta Miyapur by virtue of sale deed vide regd Gpa No I00/10/99 dt 02-07-1999& agreement of sale duly executed by Md Kamar Ali& others on the file of Dist Register Ranga Reddy.Subsequently after purchase govt claimed entire land & OP 1163/2007 filed and later lga 13/2013 and changed as lga 16/2016 and in which Hon'ble High Court of Telangana Passed a direction not to do any constructions in BK Enclave, Janachaitanya Colony , Prajay engineer Syndicate & others the same are continuing as on today. But unfortunately the above officers hand in glove with known land grabers like Gnana Sekhar allowing illegal multi stores 7 stored complex with out GHMC Permissions contrary to Wp No 32764/2025 & Contempt orders CC No 3903/2025.On 08-12-2025 Ghmc ceized the premises on paper and allowed Gnanasekhar to continue construction by employing with 50 manpower by removing seal and banner with goons & foisted SC&ST cases and till date no criminal complaint was lodged to register a case u/s 223,329,420 as govt land BNS . Hence beg your authority to stop constructions and to initiate legal action against above culprits including ghmc officials and local political representitives who are behind in the interest of justice.

Thanking You Sir,

Yours Sincerely,
Thouti Reddy Santosh Reddy,
9133368100.

Received on 5/01/26
Inward Section Clerk
Chandanagar, Circle-21
West Zone, GHMC



మియాపూర్ ప్రభాత సూర్య : సర్వే నెంబర్ 44 లో సీజ్ చేసిన బిల్డింగ్స్ పై రెండుసార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చిన జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకుంటలేదని బీ ఆర్ఎస్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న దాన్ని పట్టించుకోవడంలేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎలాంటి చలనం లేదని యదేచ్ఛగా కట్టుకుంటూ పోతూ గృహప్రవేశానికి సిద్ధమవుతుంటే చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులను కోర్టులో కేసులు వేసిన ఎలాంటి భయం లేకుండా బిల్డర్స్ జిహెచ్ఎంసి అధికారులను మేనేజ్ చేసాము మా బిల్డింగ్ లకు ఎలాంటి డోకా లేదు మేము ప్రజా ప్రతినిధులకు,అధికార యంత్రాంగం కు ముడుపులు ఇచ్చి మేనేజ్ చేసామని మాకు ఎలాంటి ఇబ్బంది లేదని నిర్భయంగా చెబుతూ బిల్డింగులు కడుతున్నారు. అధికారులు వాళ్లకు అమ్ముడుపోయిన మాట నిజం కాకపోతే తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను డిమాండ్ చేస్తూ అధికారుల మీద సామాన్య ప్రజలకి నమ్మకం కలిగే విధంగా చూడాలని తెలియజేస్తూ తక్షణమే అక్రమ నిర్మాణాలను ఆపి వారి పైన క్రిమినల్ కేసులు బుక్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు టి సంతోష్ రెడ్డి తెలిపారు.

# భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం




**నల్గొండ- ప్రభాత సూర్య :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా సదస్సు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు, నల్గొండ పట్టణంలోని పోపాల్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని, వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్‌బెల్ట్ వినియోగించాలి, వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డును దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదాన్ని విద్యార్థులు తమ దైనందిన జీవితంలో అమలు చేయాలని, తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులకు కూడా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సైదులు, డిటీఆర్బి రిటైర్ సిఐ అంజయ్య, పాఠశాల ప్రిన్సిపాల్,రవి, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు శిక్ష తప్పదు

**నల్గొండ- ప్రభాత సూర్య:** నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ శరచ్చంద్ర పవార్ ఆదేశాల మేరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 30 మంది వాహనదారులు పట్టుబడ్డారని ట్రాఫిక్ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా పట్టుబడిన వారిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా, కేసులను విచారించిన నల్గొండ ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ, వారిలో ఇద్దరికి (2) రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 1,000/- జరిమానా,మిగిలిన 28 మందికి కలిపి మొత్తం రూ. 25,000/- జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కేవలం తాము మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, ప్రజల ప్రాణాలు కాపాడడానికే అని స్పష్టం చేశారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఇలాంటి తనిఖీలు నిరంతరం కఠినంగా కొనసాగుతాయని ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య తెలిపారు.

## గ్రామ ముఖచిత్రం మారుస్తున్న సర్పంచ్ ఎలికట్టి భరత్

### పాలకవర్గం సమిష్టి కృషితో లక్ష్మదేవిగూడెం అభివృద్ధి బాట



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ జనవరి05:** లక్ష్మదేవిగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఎలికట్టే భరత్ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా, ప్రజల సమస్యలే అజెండాగా గ్రామాభివృద్ధికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.గ్రామ పరిధిలోని సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ, వాటి పరిష్కారానికి గ్రామ పాలకవర్గంతో సమన్వయంతో కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలోని పలు కాలనీల్లో పేరుకుపోయిన మురికి కాలువలను శుభ్రపరచడం, ట్రాక్టర్ ద్వారా చెత్తను తొలగించడం వంటి చర్యలతో పారిశుధ్యానికి పెద్దపీట వేశారు.అలాగే వీధిలైట్ల లేమి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకొని అవసరమైన ప్రాంతాల్లో నూతన వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. దీంతో రాత్రివేళల్లో ప్రజలకు భద్రత పెరిగిందని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారి తో పాటు పలు కాలనీల్లో రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లు, చెత్త కారణంగా ఏర్పడిన రాకపోకల అంతరాయాలను తొలగించేందుకు జేసీబీ సహాయంతో రోడ్లను శుభ్రం చేయించి, సురక్షత రాకపోకలకు మార్గం సుగమం చేశారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో, సర్పంచ్ ఎలికట్టే భరత్ నేతృత్వంలో గ్రామ పాలకవర్గం సమిష్టిగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుండటంతో లక్ష్మదేవిగూడెం గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రజల అవసరాలకు స్పందిస్తూ, మాటలకే పరిమితం కాకుండా పనుల్లోనే అభివృద్ధిని చూపిస్తున్న సర్పంచ్ ఎలికట్టే భరత్ మరియు గ్రామ పాలకవర్గానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా క్యామా మల్లేష్ జన్మదిన వేడుకలు



**భువనగిరి జనవరి 05(ప్రభాత సూర్య):** బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర కుర్మ సంఘం అధ్యక్షులు క్యామా మల్లేష్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుక్కాపూర్ సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కెసిఆర్ నాయకత్వంలో క్యామా మల్లేష్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా చురుకుగా తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటున్న నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి క్యామా మల్లేష్ రాబోయే రోజులో మంచి పదవులో ఉండాలని భగవంతుడినీ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ నక్కల చిరంజీవి యాదవ్ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ కంచనపల్లి నర్సింగ్ రావు ఉపసర్పంచ్ రాసాల లింగ స్వామి యాదవ్ జనగాం మహేష్ పాశం మహేష్ ఎస్కె అహ్మద్ ఎస్కె యాకుబ్ పొట్ట సైదులు సాయి యాదవ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ....కనికరించండి

### పండుటాలకు కు న్యాయం చేయండి



**రామన్నపేట, జనవరి 05(ప్రభాత సూర్య):** కూటికి దూరమై, కాటికి దగ్గరౌతున్న పండుటాకులైన వయోవృద్ధులకు న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ను సీనియర్ సిటిజన్స్ చేతులెత్తి వేడుకుంటున్నారు. సోమవారం రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మల్లెబోయిన మీనమ్మ, నడవలేని స్థితిలో కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ సార్ ను న్యాయం చేయాలని వేడుకుంది. మీనమ్మ కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అందరినీ పెంచి పెద్ద చేసింది. తన భర్త మల్లెబోయిన లచ్చయ్య మరణం తరువాత కష్టాలు ప్రారంభం అయ్యాయి. తాను, తన భర్త కష్టపడి సంపాదించిన భూమిని సర్వే నంబర్ 331 లోని భూమిని తన కుమారులిద్దరూ సమంగా పంచుకొని, వారి భార్యల పేర్ల మీదకు మార్చుకున్నారు. మీనమ్మ తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమి సర్వ నెంబర్ 251 లోని భూమిని, తనకు బ్యాంక్ లోన్ ఇప్పిస్తామని చెప్పి సంతకం చేయించుకొని వేరే వారికి అమ్ముకున్నారు. దీంతో భూమిని కోల్పోయిన మీనమ్మ ను నిర్లక్ష్యం చేయడంతో చిన్న కూతురు కత్తుల యాక లక్ష్మ వద్దనే గత కొన్ని సంవత్సరాలుగా ఉంటుంది. ఇటీవల మీనమ్మ ఆరోగ్య పరిస్థితి బాగ లేకపోవడంతో పెద్ద మనుషులు కొడుకులను పిలిపించి అడగ్గా, మా అమ్మతో సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో మీనమ్మ గత నెల ఆరున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కలువగా చౌటుప్పల్ ఆర్డీవో దగ్గరకు పంపించాడని మీనమ్మ చెబుతుంది. ఆర్డీఓ విచారణా చేసి మీనమ్మ పోషణకు, వైద్య ఖర్చుల నిమిత్తం వయోవృద్ధులు సంరక్షణ చట్టం -2007 ప్రకారం కొడుకులు మీనమ్మ కు పోషణకు వైద్య ఖర్చులకు గానూ కొంత నగదును ఇవ్వాలని ఆదేశించారు. కానీ కొడుకులిద్దరూ ఆర్డీవో ఆదేశాలు బేఖాతరు చేసారు. దీంతో ఆర్డీవో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేయాలని లేఖ రాశారు. మీనమ్మ రామన్నపేట పోలీసులను కలువగా, వారు కేసు నమోదు చేయడం లేదని, జిల్లా కలెక్టర్ ను కలవాలని చెప్పడంతో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు వచ్చిన మీనమ్మ తన గోడును కలెక్టర్ కు చెప్పుకొని విలపించింది. తనకు ఆరోగ్యం సహకరించడం లేదని, ఎడమ కాలు వేలుని తీసి వేయాలని డాక్టర్లు చెప్పారని, తన పోషణకు వైద్య ఖర్చులకు చాలా ఇబ్బందిగా ఉందని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకుంది. తన కుమారులైన మల్లె బోయిన లింగయ్య, కోడలు మల్లె బోయిన ముత్తమ్మ, మనుమలు మల్లె బోయిన లక్ష్మణ్, మల్లె బోయిన హేమేంద్ర, మల్లె బోయిన గణేష్ లపై చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్ ను కోరారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి: పాలమాకుల జంగయ్య




మాదాపూర్ ప్రభాత సూర్య : జనవరి 18 ఖమ్మంలో జరిగే..100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని. జీపు జాతను మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లో. పార్టీ జెండా ఆవిష్కరణ చేసి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే గారికి పూల మాలలు వేసి జెండా ఊపి.ప్రారంభించిన.జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గారు మాట్లాడుతూ.. భారత గడ్డపై సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు.. 1925 డిసెంబర్ 20 ఆవిర్భావించి శత వసంతాల పార్టీ ఆవిర్భవించి కాన్పూర్ లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజి లేని పోరాటాలు చేస్తుంది అని పార్టీపై నిషేధం విధించారు కాన్పూర్ కేశవార్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైల్లో నిర్బంధించారు అయినప్పటికీ కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాల నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికుల కర్షకుల దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజి లేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది అని అన్నారు.. శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు కమ్యూనిస్టు నాయకులు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.. జీపు జాత మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ప్రారంభమై. కొత్తగూడా కొండాపూర్ సిఆర్ ఫౌండేషన్. ఆల్విన్. మక్త. చందానగర్ ఎన్టీఆర్ నగర్ గోపనపల్లి.తాండ. కాజాగూడ.. టెలికం నగర్ లో జీపు జాత ముగిసింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన కే చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి వహించారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి. రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ.. జిల్లా సమితి సభ్యులు కే సుధాకర్. టి వరలక్ష్మ. తుపాకుల రాములు. ఏఐటిసి మండల అధ్యక్షులు. ఎస్ నరసమ్మ.. ఎస్ కొండలయ్య డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి. లింగంపల్లి సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శులు జెట్టి శ్రీనివాస్ ఎం వెంకటేష్. ఏఐఎస్ఎఫ్. టీ నితీష్. తేజ. మండల కార్యవర్గ సభ్యులు బి నారాయణ. భాస్కరు. ప్రజానాట్యమండలి కళాకారులు. రామస్వామి. ఎస్ వాసు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజానాట్య మండలి కళాకారులు. టెలికాంనగర్ కార్యదర్శి కృష్ణ. బంగారి తదితరులు పాల్గొన్నారు

## జనవరి 10 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి

### జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి ముహమ్మద్ ముజాహిద్



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు ఫకీర్ దూదేకులు జనవరి 10 లోపు ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు విడాకులు పొందిన వారు అనాధలు అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలుసహాయం రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్ దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు..!

### ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు

**వేములపల్లి, జనవరి 05 ప్రభాత సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగురువే యడానికి కిరాణా షాపుల్లో చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండల పరిధిలోని కిరాణా షాప్ యజమానులు ప్రమాదకరమైన చైనా మాంజా అమ్మవద్దన్నారు.వీటి వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అమ్మిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్

### నల్లమల అడవులకు కోతుల తరలింపు

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గత కొంతకాలంగా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల బెడదకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి చెక్ పెట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, గ్రామంలోని కోతులను అడవులకు సురక్షితంగా శ్రీశైలం నల్లమల అడవుల ప్రాంతానికి తరలించారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు కోతుల దాడికి గురవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. కోతుల బెడద నుండి తమను కాపాడినందుకు నారాయణపురం గ్రామ ప్రజలు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోతులతో పాటు కుక్కల నివారణకు కూడా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ రవి జన్మదిన వేడుకలు..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 05:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి బక్క రవి జన్మదిన వేడుకలు సోమవారం హత్నూర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి,జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు .అనంతరం రవి మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా నాకు ప్రత్యక్షంగా ను,పరోక్షంగానూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు బి.రామస్వామి, కే.నాగేష్, వి.శంకర్,మిత్రుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సురక్ష అభియాన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జనవరి5 నుండి 9 వరకు






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 05:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రోడ్ సురక్ష అభియాన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని జనవరి 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు.ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సంగారెడ్డిలోని పయనీర్స్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చన్నారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్‌లు, రోడ్డు గుర్తులను పాటించడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు.ఈ అవగాహన శిబిరంలో జిల్లా రవాణా అధికారి అరుణ, సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్, ప్రొబేషనరీ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించి, వారు తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి రోడ్డు భద్రతా సందేశాన్ని విస్తృతంగా చేరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పయనీర్స్ పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి: :జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

ప్రజావాణి కి 42 ఆర్జీలు.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 05 :** ప్రజావాణి లో వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకుసూచించారు.కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్లుమాధురి,పాండు , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయతి, వ్యవసాయ, డి డబ్ల్యు ఓ, హౌసింగ్, లేబర్, పిడబ్ల్యుడి, డిఆర్డిఓ, మున్సిపల్, రెవెన్యూ, బిసిడిఓ, మైన్స్, డిఎస్సిఓ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.ప్రజావాణి లో42 అర్జీలు అందాయని తెలిపారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని , ఆర్జి దారుల సమస్యలను వెంట వెంటనే పరిష్క రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### రవాణారంగ కార్మికులకు సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలి.. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షలు డి కిషన్



**తుర్కయంజాల్,జనవరి 05, ప్రభాత సూర్య:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు రూ.12,000/- లు ఇస్తామని, రవాణారంగ కార్మికులకు సంక్షమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని, ఆల్ లైన్ దోపిడీని అరికట్టాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాగన్నగూడ లోని సీఐటీయూ కార్యాలయంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో ఆటో డ్రైవర్లుకు సంవత్సరానికి రూ.12000/- లు ఇస్తానని వాగ్దానం చేసింది అదే విధంగా ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షమ బోర్డును ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ సంక్షమ పథకాలల్లో కూడా అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదని అన్నారు. మహాలక్ష్మ పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో ప్యాసింజర్ ఆటోలు రోడ్డున పడ్డాయని అట్టి డ్రైవర్లను




కూడా ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లేదని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు ఇతర కార్పొరేషన్ల ద్వారా డ్రైవర్లకు లైన్లు ఇప్పించి వారి జీవనోపాధికి సహాయపడుతామని దాన్ని కూడా విస్మరించిందని అన్నారు 2019 మోటార్ వెహికిల్ చట్టంలో ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను వెంటనే కార్మికులకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు . అనంతరం ఆటో డ్రైవర్లకు సిఐటియు యూనియన్ గుర్తింపు కార్డులను అందజేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నరసింహ,ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధర్మారెడ్డి, కోశాధికారి శేఖర్ రెడ్డి,డ్రైవర్స్ హనుమంత్ రెడ్డి, హరీష్,బీరప్ప, శ్రీనివాస్ రెడ్డి,చెన్నారెడ్డి,వినోద్, శిష్పాల్, యాదయ్య,వెంకట్ రెడ్డి, కృష్ణ,రామకృష్ణారెడ్డి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభల్లో సత్కారాలు అందుకున్న ఖమ్మం బుక్కా సత్యనారాయణ

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి ):** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో ఖమ్మం నగరానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కవి రచయిత నంది అవార్డు గ్రహీత బుక్క సత్యనారాయణ పాల్గొన్నారు.జాషువా కరుణ శ్రీ కవి సమ్మేళనం వేదికపై తన కవితా శీర్షిక కోటి దీపాల వెలుగు మన తెలుగు అనే కవిత శీర్షిక ను కవి సమ్మేళనం వేదికలో చదివి వినిపించారు.ఆ కవి సమ్మేళనంలో ప్రపంచ తెలుగు మహాసభలను ఉద్దేశించి మాట్లాడవలసిందిగా అవకాశం కలిగినందుకు వారు మాట్లాడుతూ తెలుగు భాష సంస్కృతిని ప్రాంతీయ వారసత్వాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా తెలుగు మహాసభలు నిలిపాయని తెలుగు భారత దేశంలో మూడో అత్యధిక మంది మాట్లాడే భాషగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల్లో తెలుగు మాట్లాడేవారు ఉన్నారంటే అతిశయోక్తి కాదని అన్నారు.మహాసభలు భాష నాగరికతను మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు.తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు తెలుగు భాషా పరిషత్తులు ఏర్పాటు చేస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొని గొప్ప ప్రజా కవితలు వినిపిస్తున్నారు. ఇంకా అనేక తెలుగు కవి సమ్మేళనాలు పాల్గొని కవిత గానాలలో పాల్గొని ప్రజా కవితలు అభ్యుదయ కవితలు అందిస్తుంటారు. ఎంతో గుర్తింపు తెచ్చుకున్న సత్యనారాయణ ను మూడో ప్రపంచ తెలుగు






మహాసభలలో శ్రీ గజల్ శ్రీనివాస్ గజల్ రాజేష్ కొల్లి రమావతి మారిషస్ దేశ అధ్యక్షుడు దరంబీర్ గోకుల్ ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మహాసభల కన్వీనర్ రామచంద్రరాజు మాజీ మంత్రివర్యులు సన్నపుడేని రాజకుమారి కర్ణాటక మాజీ గవర్నర్ జి రమేష్ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ హైకోర్టు న్యాయవాది జస్టిస్ మానేవేంద్రరాయి ఎన్టీఆర్ తెలుగు లిటరరీ సంస్థ అధ్యక్షుడు జనార్దన్ గార్ల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం అందుకున్నందుకుగాను ఖమ్మం కవులు రచయితలు వికాస వేదిక సాహితీ సంస్థ, అధ్యక్ష, కార్యదర్శులు సాధన వెంకటస్వామి నాయుడు శ్రీనివాస్ కొంపెల్లి రామయ్య జహీరుద్దీన్ ఆవుల వీరభద్రం రఘురామరాజు ఆంబోతు జయ వాసు ఎనమలగండ్ల రాజేందర్ యువ కవులు గుడిసే రాజశేఖర్ నరసింహ చారి వంశీ భార్గవ్ గౌరవ సలహాదారు నామవరపు కాంతేశ్వర రావు రెంటాల చేత హుస్సేన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాజుల భారతి తిరుమలగిరి శ్రీనివాస్ శైలజ ముప్వ శ్రీనివాసరావు అక్షరాలతో వా నిర్వాహకులు నామా పురుషోత్తం రాజమల్ల ఉపేందర్ దాస రోజు శ్రీనివాస్ ఎనగందుల దేవయ్య ఆంజనేయులు కటుకోచుల రమేష్ కపిల రామ్ కుమార్ తదితరులు సత్యనారాయణ ను ప్రపంచ తెలుగు మహాసభలవేదికలో పాల్గొని సత్కారం పొందినందుక ఇంకా వారి ఎన్నో సత్కారాలు పొందాలని సాహిత్య సేవ చేయాలని వారిని అభినందించారు.

# కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు

**కుత్బుల్లాపూర్, జనవరి 05 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోగల కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు, అడ్వైజర్ సాజిద్, అడ్వైజర్ రెహ్మాన్, క్యాషియర్ ఖయ్యూం, వైస్ చైర్మన్ నాయుడు, జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ షఫీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 7 బ్లాక్లలో ఉన్న మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని చూపర్లను ఆకట్టుకునేలా తీరొక్క రంగుతో ముగ్గులు వేశారు. రంగురంగుల ముగ్గుల డిజైన్లతో ముత్యాలముగ్గు, తామరాముగ్గు, నెమళ్ళ ముగ్గు పోటీలు పడి వేశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు ఒక ముఖ్యమైన భాగం అని, ఇవి మహిళలు, యువతులు సంప్రదాయ కళను ప్రదర్శిస్తూ





రంగురంగుల, సృజనాత్మక రంగోలీలను వేయడం ద్వారా పండుగ శోభను పెంచుతాయని అన్నారు. ఈ విధంగా ముగ్గులు వేయడం వలన లక్ష్మదేవి అనుగ్రహాన్ని పొందుతామని నమ్ముతారని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ కళను సజీవంగా మహిళలు ఉంచుతున్నారని అన్నారు. ఇంటి ముందు అందమైన ముగ్గు వేస్తే లక్ష్మదేవి ఆకర్షితురాలై ఇంట్లోకి ప్రవేశిస్తుందని, సంపద, ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్మకం అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు 2000 వేలు, ద్వితీయ విజేతకు 1500, తృతీయ విజేతలకు 1000 రూపాయల నగదును అసోసియేషన్ సభ్యులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## మియాపూర్ లో బైక్ దొంగల గ్యాంగ్ అరెస్ట్...

మియాపూర్ ప్రభాత సూర్య : మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విశేష కృషితో సైబరాబాద్ కమిషనరేట్, సంగారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో హైఎండ్ మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన ఆటోమొబైల్ దొంగల గ్యాంగ్‌ను పట్టుకున్నారు. మియాపూర్ పరిధిలో ఇంటి ముందు పార్క్ చేసిన కేటీఎం డ్యూక్ బైక్ దొంగతనంపై ఫిర్యాదు అందడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలం దుర్గా శ్రీనివాస్ సాయి కిరణ్, గొట్టపు లీలా సాయి, పురంశెట్టి విజయ శివ సాయి ప్రసాద్‌లను అరెస్టు చేయగా, గెద్దం ప్రవీణ్ పరారీలో ఉన్నాడు. నిందితులు రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన సన్నిహిత మిత్రులుగా గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి వేళల్లో కేపిహెచ్‌బీ, అమీన్‌పూర్, చందనగర్, గచ్చిబౌలి, మియాపూర్, ఆర్‌సీ పురం ప్రాంతాల్లో ఇళ్ల ముందు, అపార్ట్‌మెంట్లు, దుకాణాల వద్ద పార్క్ చేసిన హైఎండ్ బైకులను తాళాలు విరగదీసి దొంగతనాలు చేశారు. గుర్తింపు తప్పించుకునేందుకు ఇంజిన్, ఛాసిస్ నంబర్లు మార్చినట్లు దర్యాప్తులో తేలింది. వారి వద్ద నుంచి 21 మోటార్ సైకిళ్లు, టూల్ కిట్, లెటర్స్ సెట్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును విజయవంతంగా ఛేధించిన మియాపూర్ క్రైమ్ స్టాఫ్‌ను పోలీసు అధికారులు అభినందించారు. ప్రజలు ద్విచక్ర వాహనాల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.





## బేటి బచావో బేటి పడావోతో బాలికలకు బంగారు భవిష్యత్: జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య

**విద్యాఉక్రీడా రంగాల్లో ప్రతిభ చూపిన బాలికలకు అవార్డులు అందజేసిన జిల్లా కలెక్టరు**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 05 :** బేటి బచావో బేటి పడావో కార్యక్రమంతో బాలికల బంగారు భవిష్యత్ కు పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ, జిల్లా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో విద్యా, క్రీడా రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లోజిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య కిట్లు, అవార్డు సర్టిఫిట్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,"బాలికలు అన్ని రంగాలలోనూ ముందంజలో నిలుస్తూ జిల్లాకు గర్వకారణంగా మారుతున్నారని, ప్రభుత్వం బాలికల సాధికారతకు అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని బాలికలు ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఉద్బోధించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా బాలికలు రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక బ్యాగ్, ట్రాక్ సూట్, వాటర్ బాటిల్, మోటివేషనల్ పుస్తకం, టీ-షర్ట్తో పాటు అవార్డు సర్టిఫిట్ను అందజేశారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న విద్యార్థులు ఎం. రంజన్ కుమారి, భావన, మాల్విక, అశ్విని, ఋత్విక రెడ్డి, వైష్ణవి, ఎం. శైలజ, పి. గౌతమి, భూమిక, ప్రవళిక.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు , సబ్ కలెక్టర్ ఉమా హారతి,జిల్లా సంక్షమ అధికారి . లలిత కుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ మద్యం బాటిల్ లో పట్టివేత..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 05:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పరిధిలోని చిరాగ్‌పల్లి ప్రాంతంలో ఎక్సైజ్ టీమ్‌లు చేపట్టిన తనిఖీల్లో మద్యం నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ బాటిళ్లు, ఎండీఎం డ్రగ్స్ పట్టుబడ్డాయి. నమోదు చేసిన మూడు కేసుల్లో 0.42 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్, మరో రెండు కేసుల్లో 13.8 లీటర్ల ఎన్‌డీపీఎల్, 8.8 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్ తెలిపారు. ఈ కేసుల్లో కే.అనురుథ్‌రెడ్డి, ఐ జగదీష్ వర్మ, ఎస్. రమేష్ లను అరెస్టు చేసి జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో పాల్గొన్నారు.ఈ తనిఖీల్లో సంగారెడ్డి డీటీఎఫ్, జహీరాబాద్ టీమ్‌ల పాల్గన్నాయి.

## చిల్లాపురం గ్రామ ముఖచిత్రం మారుస్తున్న - సర్పంచ్ రాం నరసింహ

**నల్గొండ- ప్రభాత సూర్య :** చిల్లాపురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన రాం నరసింహ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా, ప్రజల సమస్యలే అజెండాగా గ్రామాభివృద్ధికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.గ్రామ పరిధిలోని సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ, వాటి పరిష్కారానికి గ్రామ పాలకవర్గంతో సమన్వయంతో కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలోని పలు కాలనీల్లో పేరుకుపోయిన మురికి కాలువలను శుభ్రపరచడం, ట్రాక్టర్ ద్వారా చెత్తను తొలగించడం వంటి చర్యలతో పారిశుధ్యానికి పెద్దపీట వేశారు.అలాగే వీధిలైట్ల లేమి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకొని అవసరమైన ప్రాంతాల్లో నూతన వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. దీంతో రాత్రివేళల్లో ప్రజలకు భద్రత పెరిగిందని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారి తో పాటు పలు కాలనీల్లో రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లు, చెత్త కారణంగా ఏర్పడిన రాకపోకల అంతరాయాలను తొలగించేందుకు జేసీబీ సహాయంతో రోడ్లను శుభ్రం చేయించి, సురక్షత రాకపోకలకు మార్గం సుగమం చేశారు. చిల్లాపురం గ్రామ ప్రజల సహకారంతో, పాలకవర్గం సమిష్టిగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుండటంతో చిల్లాపురం గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రజల అవసరాలకు స్పందిస్తూ, మాటలకే పరిమితం కాకుండా పనుల్లోనే అభివృద్ధిని చూపిస్తున్న సర్పంచ్ రాం నరసింహ మరియు గ్రామ పాలకవర్గానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## బీబీనగర్ ఎయిమ్స్ ను సందర్శించి,పనుల పురోగతి పై సమావేశం నిర్వహించిన బోర్డు సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ



**బీబీనగర్, జనవరి 05(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఎయిమ్స్ బోర్డు మెంబర్,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, ఎయిమ్స్ అకడమిక్ డీన్ నితిన్ అశోక్ జాన్, ఎయిమ్స్ మెడికల్ సూపరిండెంట్ మహేశ్వర్ లక్కిరెడ్డిలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రసంటేషన్ ద్వారా బీబీనగర్ ఎయిమ్స్ లో జరుగుతున్న పనుల పురోగతి, అందిస్తున్న సేవలను బోర్డు సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకి వివరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్. ఎయిమ్స్ లో అందిస్తున్న ఓపీ సేవలు, టెస్టుల పోగ్రెస్, పీజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్స్ నిర్మాణం,ఆడిటోరియం, వివిధ విభాగాల లాబ్స్, ఎమర్జెన్సీ బిల్డింగ్ ల పనులు ప్రణాళికబద్ధంగా టైం డెడ్ లైన్ పెట్టుకొని పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఎయిమ్స్ లో కొనసాగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రస్తుతం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు మెరుగుపరచడం తో పాటు, పూర్తి స్థాయి వైద్య సేవలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ ,కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా చేస్తున్న కృషికి ఎయిమ్స్ బోర్డు మెంబర్, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎయిమ్స్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తె ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందుతాయని,ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో సేవలు, తక్కువ ఖర్చుతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుతాయని అంతేకాక కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం తో పాటు ఆరోగ్య శ్రీ సేవలు కూడా ఎయిమ్స్ లో అందుబాటులో ఉన్నాయని త్వరలోనే అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతాయని ఎంపీ డీకే అరుణ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం ఎయిమ్స్ బోర్డు సభ్యులు ఎంపీ డీకే అరుణ ని బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి, బీబీనగర్ ఎయిమ్స్ మెమెంటో బహుకరించారు. బీబీనగర్ ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో మొక్కలు నాటిన ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్.

## సింగూర్ డ్యాం మరమ్మత్తుల నేపథ్యంలో ముందస్తు చర్యలపై కలెక్టర్ సమీక్ష

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 05:** సింగూర్ డ్యాం మరమ్మత్తుల నేపథ్యంలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.సింగూర్ డ్యాం మరమ్మత్తులలో భాగంగా సింగూర్ జలాశయం నుండి నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేపథ్యంలో ఏర్పడే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తాగునీటిపై ప్రభావం చూపే గ్రామాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీటిని వదలడంతో ప్రభావితమయ్యే ఇంటెక్ వెల్స్ వివరాలు, బల్క్ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, సింగూర్ కింద ఉన్న ఆయకట్టు ప్రాంతాలు, ఆయా ప్రాంతాల రైతులకు ముందస్తు సమాచారం అందించే అంశాలపై సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ నీటిపారుదల, మిషన్ భగీరథ, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులతో



సమావేశం నిర్వహించి సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఎస్.ఈ. రఘునాథ్ రావు మాట్లాడుతూ, సింగూర్ జలాశయం నుండి 517.5 లెవెల్ వరకు సుమారు 40 రోజులపాటు దశలవారీగా (ఫేస్డ్ మేనర్) పవర్ హౌస్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయినప్పటికీ జలాశయంలో 8.17 టీఎంసీల నీటి నిల్వ మిగులుతుందని, అందులో సుమారు 8 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించవచ్చని కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సింగూర్ నీటిని 517.5 లెవెల్ వరకు ఖాళీ చేయనున్న నేపథ్యంలో మిగిలిన 8.17 టీఎంసీల నీటిని, ఎగ్జిస్టింగ్ సోర్స్‌ల ద్వారా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.డ్యాం మరమ్మత్తుల సమయంలో ఆయా గ్రామాల రైతులకు ముందస్తు సమాచారం తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్, ఈఈ లు, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు పాల్గొన్నారు.

# గులాబీ గుబాళింపు

**హాట్ టాపిక్ గా మారిన మిర్యాలగూడ**

**యువనేత సారథ్యంలో కొనసాగుతున్న చేరికల పర్వం**

**500 మందితో కలిసి బీఆర్ఎస్ లో చేరిన దైద సత్యం**

**రానున్నది మన ప్రభుత్వమే....**
**పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు**

**నల్లమోతు సిద్దార్థ**



**మిర్యాలగూడ /ప్రభాత సూర్య:** నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ రాజకీయ చతురత, చరిష్మా అందరినీ ఆకట్టుకుంటున్నది. ఇటీవల పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో యువనేత తన మార్క్ ను కనబర్చారు. బీఆర్ఎస్ క్యాడర్ ను అత్యంత బలోపేతం చేశారు. అవిశ్రాంతంగా అన్ని గ్రామాల్లో పర్యటించారు. నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత పెంచారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహించి దిశా, నిర్దేశం, మార్గదర్శనం చేశారు. గులాబీ పార్టీలో పునరుజ్జీవం తెచ్చారు. కార్యకర్తల్లో పునరుత్తేజం కల్పించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శనం మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షమ పథకాలు, వాటి అమలు తీరుతెన్నులపై సమగ్ర అవగాహన పెంచారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని చెప్పారు. ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లో నిరాశ చెందొద్దని సూచించారు. రానున్నది మన ప్రభుత్వమే....పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన అభ్యర్థుల గెలుపుతో రేవంత్ సర్కార్ ఖంగుతిన్నది. బీఆర్ఎస్ ను నిలువరించేందుకు విఫలయత్నాలు చేస్తోంది. బీఆర్ఎస్ క్యాడర్ మళ్ళీ పుంజుకునేలోపే మున్సిపల్ ఎన్నికలకు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇంకనూ విడుదల కాలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువనేత నల్లమోతు సిద్దార్థ అనుసరించిన వ్యూహాలు ఫలప్రదమైన ఫలితాలను ఇచ్చాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో రోజురోజుకూ గులాబీ శ్రేణులు గతం కంటే మరింతగా పుంజుకున్నాయి. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. అధికార కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రెండేండ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం. మిగిలిన మూడేండ్లలో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రజల చూపు మళ్ళీ బీఆర్ ఎస్ వైపే మళ్ళింది. మళ్ళీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని భారీ షాక్ తగింది. రాష్ట్రంలోనే మిర్యాలగూడ నియోజకవర్గం హాట్ టాపిక్ గా మారింది.ఓ వైపు అధికార పార్టీ పట్ల రోజురోజుకూ ప్రజల్లో అసంతృప్తి ఛాయలు పెరిగిపోతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లోనూ తీవ్ర అసహనం నెలకొంటున్నది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు ముదిరిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో అనేక మంది నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఇమడలేకపోతున్నారు. గత కొంతకాలంగా గ్రామాల్లో, పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీకి క్రేజ్ పెరిగింది. మార్పు కోసం కాంగ్రెస్ కు ఓటేసిన ఓటర్లలో అవగాహన పెరిగింది. రేవంత్ సర్కార్ ను గద్దె దించేందుకు సన్నద్ధమవుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పట్టణాల్లో రాజకీయం హీటెక్కింది. ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపర్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలో పదేండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షమ పథకాలపై గ్రామాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. రైతన్నను రాజును చేయాలనే ఉక్కు సంకల్పంతో కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా వంటి సంక్షమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయి. రేవంత్ సర్కార్ పాలనలో అన్నదాతలు యూరియా కోసం క్యూ లైన్లలో నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. గులాబీ శ్రేణులు మరింత బలోపేతమయ్యాయి. మిర్యాలగూడ పట్టణ ఓటర్లు సైతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించుకునేందుకు సన్నద్ధమవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అవుతున్నది. చెతెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు దైద సత్యం 500 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరంతా టీఎస్ ఆగ్రోస్ మాజీ చీఫ్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్దార్థ సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. 34 ,35 వార్డుల ఇంచార్జీలు కోల రామస్వామి, దైద వెంకటేష్, డీవీపీ సుబ్బా రావు అధ్వర్యంలో చేరిన వీరికి నల్లమోతు సిద్దార్థ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కే దక్కుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని నల్లమోతు సిద్దార్థ సూచించారు. ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షమ పథకాల గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించాలని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిపాలన అగమ్యగోచరంగా మారిందన్నారు.కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి చిరంజీవి, మొండికత్తి లింగన్న, నల్లగంతుల నాగభూషణం,దోనేటి సైదులు, భాస్కర్ తో పాటు పార్టీలో చేరిన వారు షేక్ గౌస్, నందిపాటి నరేష్,దైద శ్రీకాంత్,దైద సంపత్,బొంగరాల నాగయ్య,దైద వెంకటేష్, దైద రవి కిషోర్,దైద శరత్ కుమార్,దైద విజయకుమారి, బలుగూరి తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.